GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 242 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 27-02-2025 | పేజీలు : 3

## రాజ్యసభకు అరవింద్ కేజ్రీవాల్..?

టి మీడియా, ఫిబ్రవరి 26,న్యూఢిల్లీ :



ఆమ్‌ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ రాజ్యసభకు వెళ్లనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఊహాగానాలకు బలం చేకూరేలా.. బుధవారం వెస్ట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు ఆ పార్టీ రాజ్యసభ ఎంపి సంజీవ్ అరోరాను ప్రకటించింది. కాగా సంజీవ్ అరోరా లుథియానాకు చెందిన పారిశ్రామికవేత్త. ఈయన 2022లో రాజ్యసభకు ఎంపికయ్యారు. అయితే గత నెలలో లుథియానా వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈ సీటుకు ఉప ఎన్నిక జరిగితే.. అభ్యర్థిగా సంజీవ్ అరోరాను ఆప్ ప్రకటించింది. దీంతో రాజ్యసభకు ఆప్ చీఫ్ కేజ్రీవాల్ వెళ్లేందుకు లైన్ క్లియర్ అయిందని బిజెపి ఐటి సెల్ హెడ్ అమిత్ మాల్వియా వ్యాఖ్యానించారు. అయితే ఉప ఎన్నిక తేదీని ఎన్నికల సంఘం ప్రకటించలేదు.

# ప్రధాని మోదీతో ముగిసిన సీఎం రేవంత్ భేటీ

- ఐదు ప్రధానాంశాలపై విజ్ఞప్తి
- పలువురు కేంద్రమంత్రులను కలవనున్న సీఎం





టి మీడియా, ఫిబ్రవరి 26,ఢిల్లీ:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ ముగిసింది. ఈ సమావేశం గంటకుపైగా జరిగింది. రాష్ట్రానికి అన్ని రకాలుగా సాయం అందించాలని ప్రధానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్?లోనూ రాష్ట్రానికి కేటాయింపులు లేవని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని పీఎంను ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. మూసీ నది ప్రక్షాళనకు కేంద్రం సహకరించాలని, రాష్ట్రంలోని చెరువుల పునరుద్ధరణకు ఆర్థికసాయం చేయాలని ప్రధానిని సీఎం కోరారు. సెమీ కండక్టర్ల ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ఐదు ప్రధానాంశాలపై విజ్ఞప్తి చేశారు. అందులో మొదటగా మెట్రో విస్తరణకు రూ.22 వేల కోట్లు కేటాయించాలని కోరారు. రిజినల్ రింగ్ రోడ్డు కమ్ రైలు, మచిలీపట్నానికి అనుసంధానం చేస్తూ డ్రైపోర్టు నిర్మాణం, అదనంగా మరో 29 మంది ఐపీఎస్ పోస్టులు వేయాలని, రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టులపై విజ్ఞప్తి చేశారు. సెమీ కండక్టర్లకు సంబంధించిన ప్రాజెక్టులను తెలంగాణకు కేటాయించాలని, మూసీ పునరుజ్జీవనకు రూ.20వేల కోట్లు ఇవ్వాలని ప్రధానిని కోరారు.మరోవైపు ఆరు పెండింగ్ అంశాలపై రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ నోట్ ఇచ్చారు. 2016-17, 17-18 సంవత్సరం ఆవాస్ యోజన, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 3 ప్రాజెక్టులు అమలు, దేవాదుల, బీమా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన వ్యవహారంపై నోట్ ఇచ్చారు. బీబీ నగర్ ఎయిమ్స్, శంషాబాద్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి, రెండు రైల్వే ప్రాజెక్టులపై మాట్లాడారు.బండి సంజయ్, కిషన్ రెడ్డిలదే బాధ్యత : ఐదు విజ్ఞప్తులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 కీలక ప్రతిపాదనలు ప్రధాని ముందు ఉంచినట్లు తెలిపారు. వీటిని ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌పై ఉందన్నారు. కేబినెట్‌లో ఆమోదింపజేయాల్సిన కిషన్‌రెడ్డిదే అన్నారు. మెట్రో విస్తరణ ప్రాజెక్టు కేంద్రకేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు. ఇవీ తెలంగాణకు లైఫ్ లైన్ ప్రాజెక్టులని తెలిపారు.ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాద ఘటనను పీఎంకు సీఎం వివరించారు. పలు ప్రాజెక్టులకు కేంద్ర సాయాన్ని ముఖ్యమంత్రి కోరారు. విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను ప్రధానికి సీఎం రేవంత్ వివరించారు. ప్రధానితో భేటీ ముగియడంతో పలువురు కేంద్రమంత్రులను కూడా సీఎం రేవంత్ రెడ్డి కలిసే అవకాశం ఉంది.ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అపాయింట్?మెంట్? సమాచారం రావడంతో ఆయన మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. గత ఏడాది జులైలో ప్రధానితో భేటీ అయిన రేవంత్? రెడ్డి దాదాపు ఆరు నెలల తర్వాత మళ్లీ సమావేశం అయ్యారు. ఇటీవల ఎస్?ఎల్?బీసీ ప్రమాదంపై మోదీ ఆయనతో ఫోన్?లో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలు, పీసీసీ రాష్ట్ర కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణపై చర్చించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంగళవారం రాత్రి సీఎం ఢిల్లీలోని అధికార నివాసంలో రాష్ట్ర అధికారులతో చర్చించారు.



## గోదావరిలో ఐదుగురు యువకులు గల్లంతు

టి మీడియా, ఫిబ్రవరి 26, తాళ్లపూడి:

తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి సందర్భంగా సందడి నెలకొంది. హరహర మహాదేవ శంభో శంకర అని భక్తుల శివనామ స్మరణతో కిటకిటలాడుతున్నాయి శివాలయాలు. అయితే మహా పండుగ వేళ తూర్పు గోదావరి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. తాళ్లపూడి మండలం తాడిపూడిలో గోదావరిలో పుణ్య స్నానానికి దిగిన ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. వారిలో ముగ్గురి మృతదేహాలను వెలికి తీశారు. మరో ఇద్దరి కోసం గాలింపు చేపట్టారు.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని తెల్లవారుజామున 11 మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. గోదావరి నది లోతుగా ఉన్న ప్రదేశాన్ని గమనించని ఐదుగురు యువకులు నీటిలో స్నానానికి మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతయ్యారు. తోటి యువకుల అరుపులు విన్న స్థానికులు సంఘటనాస్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన వారిలో తిరుమల శెట్టి పవన్(17), పడాల సాయి కృష్ణ(19), పి. దుర్గాప్రసాద్ (19) మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎ. పవన్ (19), జి.ఆకాశ్ (19) ఆచూకీ కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. యువకులంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్రవరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ ప్రాంతమంతా కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి. కాగా, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ దగ్గరుండి గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

**సున్నిపెంటలో దారుణం**

**శ్రీశైలం :** పండగ పూట నంద్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీశైలంలోని సున్నిపెంట పాతాళగంగలో స్నానానికి వెళ్లి తండ్రికొడుకులు చనిపోయారు. ఘటనాస్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధిస్తున్నారు. మృతిచెందిన వారిది తూర్పుగోదావరి జిల్లా గుర్తించారు.

## తమిళనాడులో రాబోయేది ఎన్‌డిఎ

- కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా

టి మీడియా, ఫిబ్రవరి 26,చెన్నై :



తమిళనాడులో డిఎంకె ప్రభుత్వంపై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా నిప్పులు చెరిగారు. డిఎంకె అవినీతి పార్టీ అని, ఆ పార్టీ నేతలందరూ అవినీతిపరులని తీవ్రస్థాయిలో ఆయన విమర్శించారు. బుధవారం తమిళనాడులోని కోయంబత్తూరు, తిరువన్నమలై, రామనాథపురం జిల్లా కేంద్రాల్లో బిజెపి కార్యాలయాలను హెూంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'డిఎంకె అవినీతి పార్టీ. ఆ పార్టీ నాయకుల్లో ఒకరు క్యాష్ ఫర్ జాబ్స్ కేసులో, మరొకరు మనీ లాండరింగ్, అక్రమ ఇసుక తవ్వకం కేసులో, ఇంకొకరు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఉన్నారు. అవినీతికి పాల్పడడంలో డిఎంకె నేతలు మాస్టర్ డిగ్రీలు చేశారు' అని అమిత్ షా అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి స్టాలిన్ తమిళనాడుకి నిధులు రావడం లేదని చేస్తున్న ఆరోపణల్ని అమిత్ షా ఖండించారు. గత ఐదేళ్లలో తమిళనాడుకు ఐదు లక్షల కోట్లను కేంద్రం ఇచ్చిందని షా అన్నారు. అలాగే ఈ రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగింది. దీన్ని అంతమొందించడమే బిజెపి లక్ష్యమని, 2026 ఎన్నికల్లో ఎన్‌డిఎ విజయం సాధిస్తుందని షా జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని ఆయన అన్నారు.

# హరహర మహాదేవ శంభో శంకర

- శివనామస్మరణతో శివాలయాలు
- తెల్లవారుజాము నుండి పెద్ద సంఖ్యలో భక్తులు
- సొంతూరులో డిప్యూటీ సీఎం భట్టి
- వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లింపు

టి మీడియా, ఫిబ్రవరి 26, కల్చరల్:



మహాశివరాత్రి వేడుకలు పలు జిల్లాల్లో అత్యంత ఘనంగాజరిగాయి. బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు తరలివచ్చి మహాశివుడి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఆలయాల్లో స్వామి వారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు శివనామస్మరణతో శివాలయాలు మ్రోగాయి . ఆలయాల వద్ద ఇలాంటి ఇబ్బందులు భక్తులు ఎదుర్కోకుండా పెద్ద ఎత్తున ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.. భార్య నందినితో కలిసి సొంతూరులోడిప్యూటీ సీఎం భట్టి .-వేములవాడ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లింపు నిర్వహించారు.

**స్వీట్లు పంచుతూ సందడి చేసిన భట్టి**

**ఖమ్మం :** రాష్ట్ర ప్రజలు సభిక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడున్నా క్షేమంగా ఉండాలని ఆ శివపార్వతులను వేడుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భార్య నందినితో కలిసి ఉదయం స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని పురాతన శివాలయంలో, మధిర నియోజకవర్గ కేంద్రంలోని శివాలయంలో పూజలు నిర్వహించారు. స్వీట్లు పంచుతూ..శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఉప ముఖ్యమంత్రి పూజలు నిర్వహించారు. స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కిక్కిరిసిన శివాలయాలు

**పెద్దపల్లి :** మహాశివరాత్రి వేడుకలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యంత ఘనంగా జరుగుతున్నాయ. బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు తరలివచ్చి మహాశివుడి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఆలయాల్లో స్వామి వారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శివనామస్మరణతో శివాలయాలు మారుమ్రోగుతున్నాయి. ఆలయాల వద్ద ఇలాంటి ఇబ్బందులు భక్తులు ఎదుర్కోకుండా పెద్ద ఎత్తున ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.వేములవాడతో పాటు ఉమ్మడి జిల్లాలోని శివాలయాలు స్వామి వారి దర్శనం కోసం నాలుగు నుండి ఆరుగంటల సమయం పడుతుంది. భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. పెద్దపల్లి శివాలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

ఏర్పాట్లను ఆలయ చైర్మన్ ఇల్లందుల కృష్ణమూర్తి, నాళ్ళ విశ్వనాథ్, దక్షిణామూర్తి, అల్లంకి శ్రీనివాస్ తో పాటు పలువురు పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లాలోని

మిగతా 3లో..

## మరణాలపై విచారణకు రెడీనా...

- కెటిఆర్‌ను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి

టీ మీడియా,ఫిబ్రవరి26,న్యూ ఢిల్లీ :



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ అనుమానాస్పదంగా మృతి చెందితే.. కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో ముడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న న్యాయవాది సంజీవ్ రెడ్డి, కేసు వేసిన లింగమూర్తి మరణాలపై కేసీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదని సీఎం ప్రశ్నించారు. త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోందన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు వస్తే తాము విచారణ చేపడతామని తెలిపారు. కేదార్ మృతదేహం ఇండియాకు రానుందన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే దుబాయ్‌లోనే ఉన్నారని.. అతను ఎవరు అని ప్రశ్నించారు సీఎం.కొత్త ఢిల్లీలో రేవంత్ నేడు మీడియాతో మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్‌లో 11 సంస్థలు పని చేస్తున్నాయని సీఎం చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎస్-ఎల్‌బీసీని వందశాతతం పూర్తి చేసి తీరుతామన్నారు. కమీషన్లు రావనే ఉద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పనులను కేసీఆర్ పక్కన పెట్టేశారని సీఎం ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు. ప్రాజెక్టు పెరిగిన అంచనాలతో కలిపి రూ. 5,000 కోట్ల లోపే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. ఇది పూర్తయితే మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని సీఎం వివరించారు.

**నివేదిక వచ్చిన తర్వాతే చర్యలు**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు రేవంత్

3లో..

## కేజ్రీవాల్ రాజ్యసభకు వెళ్లడం లేదు

### అవి ఊహాగానాలు : ఆప్

టి మీడియా, ఫిబ్రవరి 26, న్యూ ఢిల్లీ :




ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్ రాజ్యసభ సభ్యుడి గా పార్లమెంటు కు వెళ్లనున్నారని జరుగుతున్న ప్రచారాన్ని ఆప్ కొట్టిపారేసింది. అర్వింద్ కేజ్రీవాల్ రాజ్యసభకు వెళ్లడం లేదని, అవన్నీ ఆధారంలేని ఊహాగానాలని ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంకా కక్కర్ చెప్పారు. ఇదంతా మీడియా చేస్తున్న అసత్య ప్రచారమని ఆమె తోసిపుచ్చారు.కేజ్రీవాల్‌పై ఇంతకుముందు కూడా మీడియాలో ఇలాంటి ఊహాగానాలే కొనసాగాయని, ఆయన పంజాబ్ ముఖ్యమంత్రి కాబోతున్నారనే ప్రచారం జరిగిందని కక్కర్ గుర్తుచేశారు. ఇప్పుడు రాజ్యసభకు వెళ్తున్నారనే ప్రచారం జరుగుతోందని, ఇది కూడా మీడియా చేస్తున్న ఉత్త ప్రచారమేనని ఆమె కొట్టిపారేశారు. కాగా పంజాబ్‌కు ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా లూథియానా అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.దాంతో సంజీవ్ అరోరాను పంజాబ్ అసెంబ్లీకి పంపి, ఆయన స్థానంలో రాజ్యసభ సభ్యుడిగా కేజ్రీవాల్ పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని తాజాగా ప్రియాంకా కక్కర్ కొట్టిపారేశారు.

# చిట్టీల తాపీ మేస్త్రీ

- రూ.70 కోట్లకు టోపీ

టి మీడియా, ఫిబ్రవరి 26, హైదరాబాద్:



చేసేది తాపీ పని.. హైదరాబాద్ వచ్చి సెటిలయ్యాడు.. ఈ క్రమంలో మరో దందా మొదలుపెట్టాడు.. అదేంటంటే.. అధిక వడ్డీ.. చిట్టీలు.. ఇక యవ్వారం మామూలుగా లేదు.. డబ్బులే డబ్బులు.. వేలు.. లక్షలు పోయ్యాయి.. ఇక కోట్లే కోట్లు.. డబ్బే డబ్బు అంటూ అతని తీరు సాగింది.. అయితే.. ఈ క్రమంలోనే మొత్తం పోగేసుకోవాలన్న ఆశ పుట్టింది.. ఇంకేముంది.. కట్ చేస్తే.. రూ.70 కోట్లకు కుచ్చుటోపీ పెట్టాడు.. ఆ తాపీ మేస్త్రీ .. దీంతో బాధితులు లబోదిబోమంటూ తలపట్టుకుంటున్నారు.. తాపీ పని చేస్తూ హైదరాబాద్ లో స్థిరపడిన ఓ వ్యక్తి అధిక వడ్డీ, చిట్టీల పేరుతో డబ్బులు వసూలుచేసి.. రూ.70 కోట్లకు కుచ్చుటోపీ పెట్టాడు.. ఈ ఘటన ఎస్ఆర్ నగర్‌లో చోటుచేసుకుంది..వివరాల ప్రకారం.ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తికి చెందిన పుల్లయ్య తాపీ పని చేస్తూ హైదరాబాద్ లో స్థిరపడ్డాడు.. రెండు దశాబ్దాలుగా ఎస్ఆర్ నగర్‌లో నివాసం ఉంటూ.. భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్నాడు.. స్థానికులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని చుట్టుపక్కల ప్రాంతాల్లో చిట్టీ ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు.. ఈ క్రమంలో అధిక వడ్డీ పేరుతో దాదాపు 300కుపైగా ఖాతాదారులను జమచేశాడు.. వారి నుంచి దాదాపు రూ.70 కోట్లను వసూలు చేశాడు.. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు..కాగా.. పుల్లయ్య బాధితులు అమీర్ పేట్, ఎస్ ఆర్ నగర్, బల్కంపేట ప్రాంతాలకే పరిమితం కాలేదని.. అతని స్వస్థలమైన అనంతపురం జిల్లాలోని గుత్తి, కర్నూల్ జిల్లాలో కూడా ఉన్నట్లు పేర్కొంటున్నారు. అయితే.. అధిక వడ్డీ వస్తుందన్న ఆశతో తాము దాచుకున్న నగదుతోపాటు తమకు తెలిసిన వారి నగదును కూడా పుల్లయ్య దగ్గర డిపాజిట్లు చేయించామని.. బాధితులు లబోదిబోమంటున్నారు.అయితే.. డబ్బు కోసం ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరగడంతో పుల్లయ్య ఈనెల 24, 25, 26వ తేదీల్లో డబ్బులు చెల్లిస్తున్నానంటూ అందరినీ నమ్మించాడు.. అయితే 23వ తేదీ సాయంత్రం తన ఫార్చునర్ వాహనాన్ని ఇంట్లోనే వదిలి ఓ క్యాబ్ లో తన కుటుంబ సభ్యులతో కలిసి పారిపోయినట్లు పేర్కొంటున్నారు. అయితే.. నగదు కోసం పుల్లయ్య ఇంటికి వచ్చిన వారు.. ఇక్కడ పరిస్థితిని చూసి మిగతావారికి సమాచారం ఇచ్చారు.. దీంతో వారంతా కలిసి ఎస్ఆర్ నగర్ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.. కాగా.. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది.



### ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతోన్న సహాయక చర్యలు

3లో..



### సీఎం స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు

డీలిమిటేషన్‌పై కీలక వ్యాఖ్యలు

3లో..

# పేదల పక్షపాతి కాసాని ఐలయ్య




- సిపిఎం కేంద్ర కమిటి సభ్యులుతమ్మినేని

**టి మీడియా, ఫిబ్రవరి 26,ఖమ్మం:**

ప్రాణం పోయేంతవరకు ప్రజల కోసమే పోరాడిన కాసాని ఐలయ్య పేద ప్రజల పక్షపాతి అని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం నాడు సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో సుందరయ్య భవనంలో ఇటీవల మరణించిన సిపిఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని ప్రసంగిస్తూ రైతు కూలీల, కార్మికుల, వృత్తిదారుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలకు ఐలయ్య నాయకత్వం వహించాడన్నారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం అలుపెరగని పోరాటాలు చేశాడని, వేలాది మందికి ఇండ్ల స్థలాలు దక్కాయంటే ఆ ఘనత ఐలయ్యదేనని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వృత్తిదారులందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించాడన్నారు. పలుసార్లు అనారోగ్యానికి గురైనా, చివరకు క్యాన్సర్‌లాంటి జబ్బుకు గురైనా పోరాటబాట వదలలేదని, ఆయన మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు లోటని ఆయన ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకుపోవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ రైతు సంఘాలను, వృత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి రాజీలేని పోరాటాలు చేసిన ఐలయ్య జీవితం కమ్యూనిస్టులకు ఆదర్శం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భూస్వాములు, పెత్తందారులు, దోపిడీ వర్గాలపై పోరాడిన కాసాని గొప్ప పోరాటయోధుడని, ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగుదామని చెప్పారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా ఐలయ్య చిత్రపటానికి తమ్మినేని పూలమాల వేయగా, నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, జిల్లావ్యాపితంగా వచ్చిన జిల్లా కమిటి, డివిజన్ కమిటి, మండల కార్యదర్శులు, పూర్తికాలం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు న్యాయం

- కలక్టరేట్‌కు పాదయాత్ర
- ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

**టీ మీడియా, ఫిబ్రవరి 26,ములుగు బ్యూరో:**




ములుగు జిల్లా లో బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలు ఒప్పంద వ్యవసాయం పేరుతో రైతులను దగా చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. వెంకటాపురం, వాజేడు మండలాల మొక్కజొన్న రైతులు వెంకటాపురం మండల కేంద్రంలో ని ప్రభుత్వ విశ్రాంతి భవనం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సింజెంట, హైటెక్, సీపీ లాంటి విత్తన కంపెనీలను అడ్డు పెట్టుకొని తమని లక్షల రూపాయల మేరకు మోసం చేసినట్టు రైతులు పత్రికా ముఖంగా ఆవేదన వెళ్ళండించారు.తమ శ్రమను దోచు కుంటూ ఉన్నట్టు రైతులు తెలిపారు. రైతుల ఉసురు తగులుతుంది అని అన్నారు. బాండ్ వ్యవసాయం అని మోసం చేసి నట్టు తెలిపారు. కంపెనీల తో డీలర్లు ఒప్పందం చేసుకొని రైతులను కూలీలు మార్చినట్టు తెలిపారు. కంపెనీ నుండి వచ్చే ప్రయోజనాలను డీలర్లే హస్తంగతం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కంపెనీ అధిక ధర నిర్ణయిస్తే, డీలర్ దానిలో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. ఆర్డిఓ విచారణ పూర్తిగా లోపభూయిష్టంగా ఉందన్నారు. రైతులను, కంపెనీ మేనేజర్లను, డీలర్లతో కలిపి విచారించక పోవడం లో ఏదో ఆంతర్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. డీలర్లు ఏజెన్సీ ప్రాంత రైతులకు వ్యవసాయం చేయడం రాదని అధికారులను తప్పుత్రోవ పట్టించడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చేనుకు చీడ పట్టినట్టు రైతుకు డీలర్ల రూపంలో చీడ పట్టిందని అన్నారు. మూడు ఏళ్లుగా ఈ దందా జరుగుతోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించక పోవడం పైన నర్సింహా మూర్తి మండిపడ్డారు. అధికార ప్రతి పక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని డీలర్లు కోట్ల రూపాయలు సంపాదించి రాజకీయ నాయకుల అవతారం ఎత్తు తున్నారని అన్నారు. కోట్ల రూపాయల మొక్కజొన్న కుంభ కోణం పైన ప్రభుత్వం సిబి ఐ విచారణకు ఆదేశించాలని రైతులు డిమాండ్ చేశారు. వ్యవసాయ మంత్రిని అడ్డు పెట్టుకొని చేస్తున్న ఆగడాలను పార్టీల పెద్దలు అడ్డుకోవాలని కోరినారు. వాజేడు వెంకటాపురం గ్రామాలకు చెందిన మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో నీటి సమస్య లేదు

- ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్

**టి మీడియా, ఫిబ్రవరి 26,బెంగళూరు :**



కర్ణాటకలో నీటి సమస్య ఉందని, తాగునీటి కోసం మహిళలు బిందెలతో బారులు తీరుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ వార్తలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ స్పందించారు. రాష్ట్రంలో నీటి సమస్య లేదని ఆయన అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో తాగునీరు పుష్కలంగా ఉంది. నీటి సమస్య లేదు. మేము నీటి పారుదల అవసరాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాము. ఇటీవల ఉదరుపూర్‌లో జరిగిన రెండవ అఖిల భారత జలవనరుల మంత్రుల సదస్సులో కర్ణాటకకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించాము. ఈ సదస్సులో చర్చల సమయంలో తుంగభద్ర నది సమస్యను ప్రస్తావించాము. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ డ్యామ్ నిర్మించాలని మేము కోరాము. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మంత్రులతో చర్చించాము. ఈ విషయంపై నేను స్వయంగా ఏపీ సిఎం చంద్రబాబునాయుడుతో మాట్లాడాను. నీటి నిల్వ విషయాన్ని నొక్కి చెప్పాను' అని ఆయన అన్నారు.కాగా, నీటికి సంబంధించిన అంశంపై సమావేశమయ్యేందుకు ఏపీ సిఎంను కోరినట్లు శివకుమార్ తెలిపారు. మేకేడామ్ ప్రాజెక్టు వల్ల తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ప్రయోజనం. దీనిపై కేంద్రం స్పందించాల్సి ఉంది. ఇప్పటికే కృష్ణానదిపై ఆల్మట్టి డ్యామ్ పనులు చేపట్టామని ఆయన అన్నారు. అలాగే కృష్ణా, కావేరి, గోదావరి నదుల అనుసంధానంకు సంబంధించిన విషయాలపై చర్చించామని శివకుమార్ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- తహసీల్దార్అద్దంకి నరేష్

**టి మీడియా, ఫిబ్రవరి 26, పినపాక ప్రతినిధి:**



నేడు ( గురువారం)జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పినపాక తహసీల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ,ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.మండలంలో 35 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని తెలిపారు.ఈ సైలెన్స్ పీరియడ్ లో సభలు సమావేశాలు, రాజకీయపరమైన సంక్షిప్త సందేశాలు బల్క్ ఎస్ఎంఎస్ పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రైతు డ్కెరీ ఫాంను సందర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి26,సింగరేణి(కారేపల్లి):**

కారేపల్లిలో ఏర్పాటు చేసిన రైతు డ్కెరీ ఫాం ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం సందర్శించారు. డ్కెరీ ఫాం నిర్వహణ సాధక బాధనలు నిర్వాహకుడు బెల్ కంపెనీ డిప్యూటీ డ్కెరక్టర్ గుగులోత్ రవి ని అడిగి తెలుసుకున్నారు. డ్కెరీ ద్వారా స్వచ్ఛమైన ఆర్గానిక్ పాలను సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యేకు రవి వివరించారు. కారేపల్లితో పాటు ఖమ్మంలోని ప్రధాన కూడళ్లలో పాలు విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. డ్కెరీ ద్వారా ప్రత్యక్షంగా 30 మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందని వివరించారు. డ్కెరీ నిర్వాహణ తీరును ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, వాంకుడోత్ గోపాల్, ఎండీ.యాకూబ్ అలీ, మేదరి రాజా తదితరులు ఉన్నారు.



## వీరభద్రస్వామికి బంగారు కిరీటాలు బహుకరణ

- తాళ్లూరి జయశేఖర్ దంపతులు

**టి మీడియా, ఫిబ్రవరి 26, పినపాక ప్రతినిధి:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా,బూర్గంపాడు మండలంలోని మోతెగడ్డ వీరభద్ర స్వామికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతులు బుధవారం 20 లక్షల రూపాయల విలువైన బంగారు కిరీటాలను ఆలయ పూజారికి అందజేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున దాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ, శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ప్రముఖ కవి చిగురుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్న గుబ్బల

**టీ మీడియా, ఫిబ్రవరి 26,మేడ్చల్:**



సుభాష్ నగర్ లో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త, వ్యవస్థాపకులు బిజ్జిలి సాంబయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న మహాశివరాత్రి వేడుకలు 27వ వార్షికోత్సవంలో గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసు, (వాసు) బిజ్జిలీ గోపి, బిజ్జిలి శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**టీ మీడియా,ఫిబ్రవరి26,సింగరేణి(కారేపల్లి) :**

నల్గండ,ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కారేపల్లిలో మూడు బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కారేపల్లి మండలంలో 177 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్ర 4 గంటల వరకు సాగనుంది. ఎన్నికల అధికారులు పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేశారు.



## శివయ్యకు పాలభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 26,మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలసి శ్రీ హనుమాన్ దేవస్థానంలో గల శివలింగనికి పాలభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదమంత్రాల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి శివనామస్మరణ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ఆ పరమశివుడు పరమేశ్వరుడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.ప్రతి అణువు చలనం,మరణం ఆ త్రిలోకపతి అనుగ్రహంతో ముడిపడి ఉంది అన్నారు. రాష్ట్రంలో నలుమూలల శివయ్య బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం

- పట్టభద్రుల బరిలో 64
- టీచర్స్ స్థానంలో 10 మంది పోటీ

**టీ మీడియా,ఫిబ్రవరి26,వెలగపూడి**




ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు రేపు ఎన్నికలు జరగనున్నాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో పది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 123 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగనుంది. 22,493 మంది ఓటర్లు ఉన్నారు. 13,503 మంది పురుషులు, 8,985 మంది మహిళలు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పరిధిలో ఎన్నిక జరుగుతోంది. యుటీఎఫ్ నుంచి కోరెడ్ల విజయగౌరి, ఏపీటీఎఫ్ తరపున పాకలపాటి రఘువర్మ, పీఆర్‌టీయూ నుంచి గాదె శ్రీనివాసులనాయుడు పోటీ చేస్తున్నారు.

ఇక, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 34 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు మధ్యనే ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,14,984 ఓట్లు ఉంటే.. 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు ఉన్నారు. 19 మంది ట్రాన్స్ జండర్స్ కూడా ఉన్నారు. మొత్తం 456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరోవైపు.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మధ్య ప్రధానంగా పోటీ ఉంటుంది. మొత్తం 3,46,529 ఓట్లు ఉన్నాయి. మొత్తం 416 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఈ పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరగనుంది. ఈ ఓట్ల లెక్కింపు మార్చి మూడో తేదిన చేపడతారు..



## ఎంపీ వద్దిరాజు తీర్థాల సందర్శన

**టీ మీడియా,ఫిబ్రవరి26,ఖమ్మం రూరల్:**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.మహా శివరాత్రి సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి బుధవారం ఉదయం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామిని దర్శించుకుని గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వారు మహదేవుడికి కొబ్బరికాయలు కొట్టి,శివలింగానికి గజమాల వేసి, పంచామృతాలతో అభిషేకం చేశారు.వేద పండితులు ఎంపీ రవిచంద్రను కండువాతో సత్కరించి,పుణ్య దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట ఆయన చిరకాల అభిమానులు సుంకర చిరంజీవి,కిరణ్,ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్,ఆకుల పోతురాజు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి

**టీ మీడియా,ఫిబ్రవరి26,ఖమ్మం :**



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. పోలింగ్ సామాగ్రితో ఎన్నికల విధుల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లి, పోలింగ్ కేంద్రంలో గురువారం నాటి పోలింగ్ కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాలకు పోటెత్తిన జనం

- పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**టీ మీడియా,ఫిబ్రవరి26,సింగరేణి(కారేపల్లి):**



కారేపల్లి మండలం కోటిలింగాలలో మహాశివరాత్రిని పురష్కరించుకోని బుధవారం ప్రారంభమైన జాతరకు జనం పోటెత్తారు. ఉదయం నుండే జనం ఆలయానికి చేరుకోని దర్శనంకు క్యూ కట్టారు. ఆదివాసీల పర్యవేక్షణలో ఆనాధిగా కోటిలింగాల జాతర సాగుతుంది. ఆలయ చ్కెర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు ఇల్లందు, కారేపల్లి, కామేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండలాలకు చెందిన వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు. భక్తులు మైలలు తీర్చుకోవటానికి, పుణ్యస్నానాలు ఆచరించటానికి పెద్దసంఖ్యలో వచ్చారు. భక్తులు తెల్లావారుజాము నుండే ట్రాక్టర్లు, ఆటోల్లో కోటిలింగాల చేరుకోని ఆలయ సమీపంలో చెట్ల నీడన ప్రత్యేక గుడారాలు వేసుకోని వంటావార్పు చేసుకున్నారు. కోటి లింగాల గర్భగుడి, 108 శివలింగాల సమూహం, భక్త కన్నప్ప, నాగదేవత, శివయ్య పాదలు వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిలింగాల ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుడి పాదాలాకృతికి కాకతీయుల కాలం నుండి విశేష పూజలు జరుగుతున్నాయి. భూమి నుంచి వచ్చే భూగంగాజలం కోసం భక్తులు పోటీలు పడ్డారు.

**ఆలయంలో పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే**

కోటిలింగాల జాతరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరైనారు. ఇల్లందు మార్గంలో ఎమ్మెల్యే ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ చ్కెర్మన్ అలెంవెంకటేశ్వర్లు స్వాగతం ఫలికారు. పూజ అనంతరం జాతరను కలియ తిరిగారు. భక్తులతో ఆలయ విశేషాలను అడిగితెలుసుకున్నారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు బంద్ బస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.దేవదాయశాఖ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. ఈకార్యక్రమాలలో ఈవో కే.వేణుగోపాలాచార్యులు, పర్సా ట్రస్ట్ చ్కెర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, దారావత్ వినోద్, అజ్మీర ఈరు, ఎండీ.యాకూబ్‌అలీ, హేమలత, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ పుట్టిన రోజు

- శుభాకాంక్షలు తెలియజేసిన హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 26,మేడ్చల్:**



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని అపురూప కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ రంగారావు పుట్టిన రోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజి రెడ్డి, ప్రసాద్, మహేష్, భాస్కర్ రెడ్డి, రాజేష్, అజమ్ పాల్గొన్నారు.

